క్లుప్తంగా

దర్జీల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ కృషి



నందిగామటౌన్: దర్జీల ఉన్నతంగా ఉండాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహన రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో మంగళవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దర్జీలకు ప్రభుత్వం అండగా ఉండటంతో పాటు వారి అభివృద్ధికి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నా రన్నారు. అందులో ముఖ్యమంత్రి ఏడాదికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. దర్జీలంతా ఐక్యంగా టైలర్స్ డే వేడు కలు జరుపుకోవటం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే జగన్‌మోహనరావును సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు మహ్మద్ మస్తాన్, నల్లమల్లి ముర ళి, టైలర్స్ అసోసియేషన్ నాయకులు షేక్ సైదా, ఉదయభాస్కరరావు, రామిరెడ్డి నరసిం హారావు, బాజీ, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

నందిగామ: పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో 70 రామకోటి మహో త్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళ వారం ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సువర్చల ఆంజనేయ స్వామి వార్ల కల్యాణోత్సవం జరిపారు. అనంతరం అర్ధరాత్రి వరకు పలు రకాల ఆధ్యాత్మిక, ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణోత్సవంలో పెద్ద సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాలు జరిగేలా కృషి

అల్లూరు(వీరులపాడు): మాతా, శిశు మరణాల నివారణే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎం పీపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రస వాలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వైద్యులు, సిబ్బంది కూడా అందుకనుగుణంగా పని చేయాలని సూచిం చారు. అనంతరం ఆరోగ్య కేంద్రం పరిసరా లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి గౌతమ్, సర్పంచ్ బందెల రాణి, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, ఎంపీటీసీ సభ్యురాలు బాయమ్మ, ఉప సర్పం చ్ బెల్లంకొండ నాగేశ్వరరావు, కుంపటి శ్రీను, పలువురు అధికారులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి రమణారెడ్డికి సన్మానం

నందిగామ: పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా పని చేస్తున్న రమణారెడ్డి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి న్యాయమూర్తి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా 16వ అదనపు కోర్టు న్యాయమూర్తి వి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు కన్నెగంటి జీవరత్నం, పలు వురు న్యాయవాదులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

నందిగామ: విద్యుత్ రీడింగ్ తీసే సమయంలో సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఆ శాఖ విజయవాడ రూరల్ ఈఈ శ్రీనివాసరావు హెచ్చరించారు. పట్టణం లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగ ళవారం రీడింగ్ సేకరించే సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ రీడింగ్ తీయ డానికి వెళ్లిన సమయంలో కచ్చితంగా మీటర్ స్కానింగ్ చేసి రీడింగ్ తీయాలన్నారు. అదేవి ధంగా విద్యుత్ చౌర్యానికి ఎవరైనా పాల్పడు తుంటే వెంటనే అధికారులకు తెలియజే యాలని కోరారు. ఇక నుంచి వీటికి సంబంధిం చి తరచూ విజిలెన్స్ తనిఖీలు చేపడతామ న్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వ హించాలని సూచించారు. ఏఓ సర్వయ్య, ఏఈ దిబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ ప్రత్యేక శిబిరం

గండేపల్లి(కంచికచర్ల): మండలంలోని గండేప ల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం ఆధార్ స్పెషల్ క్యాంప్ నిర్వహించామని పం చాయతీ కార్యదర్శి జిల్లేపల్లి రత్నాకర్ అన్నారు. ఈమేరకు రత్నాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో గ్రామ సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలను నిర్వహించి ప్రజ లకు మరిన్ని సేవలందిస్తున్నామన్నారు. ఆధార్ శిబిరంలో కొత్తగా ఆధార్‌కార్డు నమోదు, ఈకేవైసీ, బయోమెట్రిక్ అప్‌డేట్, అడ్రస్ మార్పులు, చేర్పులు, ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ లింక్ చేస్తామని చెప్పారు. ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం

- దౌర్జన్యానికి పాల్పడిన 13 మంది టీడీపీ కౌన్సిలర్ల సస్పెన్షన్
- విశ్వనాథం విగ్రహం ఏర్పాటుపై వాగ్వివాదం



సభలో మాట్లాడుతున్న పాలక, ప్రతిపక్ష సభ్యులు (ఇన్‌సెట్) సభ నిర్వహిస్తున్న చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట అర్బన్: మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళ వారం వాడీవేడిగా జరిగింది. జగ్గయ్యపేట పంచాయతీ సర్పంచ్‌గా 24 ఏళ్లు సేవలందించ డమే కాకుండా రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రజలకు తాగునీటిని, విద్యుత్ సౌకర్యాన్ని కల్పిం చిన ప్రదాత సర్దార్ సామినేని విశ్వనాథం విగ్రహం ఏర్పాటుచేయడాన్ని సమావేశంలో చర్చ జరిగింది. ఈ క్రమంలో కౌన్సిల్ సభలో అల్లర్లు సృష్టించి లబ్ధి పొందాలని ప్రయత్నించిన ప్రతిపక్ష టీడీపీ కౌన్సిల్ సభ్యులు 13 మందిని మున్సిపల్ చైర్మన్ రంగా పురం రాఘవేంద్ర సస్పెండ్ చేశారు.

నెల రోజుల పాటు సస్పెన్షన్.

పాలకవర్గ సభ్యుడు వట్టెం మనోహర్ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా మున్సిపల్ స్థలాల్లో మినీ పార్కులు, వాటర్ ఫౌంటెయిన్, గ్రీనరీ, లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఉద యభాను ఆదేశించారన్నారు. దీనిపై ఆర్టీసీ అనుమతి తీసుకున్నామని చెప్పారు. కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ తన తాత విశ్వ నాథం పేరుతో ఈ పార్కుకు అయ్యే ఖర్చును భరి స్తామని తెలిపారు. దీనిపై ప్రతిపక్ష సభ్యురాలు రామలక్ష్మి తీవ్ర అభ్యతరం తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ విశ్వనాథం సేవలను సభలో గుర్తుకు చేశారు. మహనీయుని విగ్రహం ఏర్పాటుచేయడం నేరమా అని ప్రశ్నించారు. గతంలో ఉన్న నెహ్రూ పార్కుకు స్థలం, బస్టాండ్‌కు కూడా స్థలం ఇచ్చిన ప్రదాత విశ్వనాథమని పందుల రోశయ్య, సుందరమ్మ, హఫీజున్నీసా, నూకల సాంబ గొంతు కలిపారు. మినీ పార్కుకు ఖర్చును భరి స్తామని చెప్పిన ఎమ్మెల్యే ఉదయభాను కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు చెప్పాలని, ఈ తీర్మానంపై ఓటింగ్ పెట్టాలని కోరారు. దీనిపై వాడీవేడి చర్చ జరిగింది. సమావేశానికి ప్రతిపక్ష సభ్యులు ఆటం కం కలిగించడంతో చైర్మన్ రాఘవేంద్ర ఓటింగ్ పెట్టగా, మెజార్టీ సభ్యులు విగ్రహం ఏర్పాటుచే యాలంటూ చేతులెత్తారు. రామలక్ష్మితో పాటు ప్రతిపక్ష సభ్యులు సైదేశ్వరరావు, గీతారాణి తదిత రులు గొంతు కలపడంతో ఇరువర్గాల మధ్య వాగ్వి వాదం చోటుచేసుకుంది. టీడీపీ సభ్యులు తీవ్రమైన పదజాలం ఉపయోగిస్తూ పోడియం వద్దకు దూసు కువస్తూ దౌర్జన్యానికి పాల్పడుతుండటంతో చైర్మన్ రాఘవేంద్ర వారిని వారించిన ఫలితం లేకపోవడం తో 10 నిమిషాలు సభను వాయిదా వేశారు. తిరిగి సభ మొదలైనప్పటికీ వాతావరణం హింసాత్మకం గా మారి పరిస్థితి చేయిజారిపోయేలా మారింది. దీంతో ప్రతిపక్ష సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, కంచేటి గీతారాణి, గొట్టె నాగ రాజు, వెంకట్ తదితరులు 13 మందిని నెల రోజుల పాటు సస్పెండ్ చేయడంతో పాటు పోలీసు వారి సహాయంతో వారిని చైర్మన్ బయటకు పంపివే శారు.

సమస్యల ప్రస్తావన..

అధికారుల నిర్లక్ష్యంతో కృష్ణా జలాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోలేక పోతున్నామని సభ్యులు తెలిపారు. వేసవిలో ఇబ్బం దులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ ప్రభాకర్, వాటర్‌పై అందరు కౌన్సిల ర్లతో ప్రత్యేక సమీక్ష ఏర్పాటుచేసి కార్యచరణ చేప ట్టాలని వట్టెం మనోహర్ సూచించారు. 31వ వార్డులో నీటి సమస్యను కౌన్సిలర్ వెంకట్రావు ప్రస్తావించగా, చైర్మన్ మాట్లాడుతూ రూ 1.30 కోట్లు రిజర్వాయర్‌కు మంజూరయ్యాయని, పనులు మొదలుపెడతామన్నారు. వైస్ చైర్మన్ హఫీజున్నీసా, సభ్యులు సుందరమ్మ, నూకల సాం బ తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. కమిషనర్ శివకోటేశ్వరరావు, కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి



గృహ నిర్మాణాలపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: అధికారులు సమన్వయంతో పని చేసి జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవం తం చేయాలని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గృహ నిర్మాణాలపై ఆయా శాఖల అధికారులతో మంగళవారం ఆయన ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేదలుండకూడదనే మంచి మనసుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే వైఎ స్సార్ జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా ఇళ్ల స్థలాలు అం దజేయడంతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాలనీలలో గృ హ నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.

పనుల్లో జాప్యం లేకుండా చూడాలి..

జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించుకున్న వారికి విద్యుత్ మీటర్లు అందించటంలో జాప్యం జరుగు తుందని ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే జగన్ మోహనరావు తెలిపారు. మీటర్ల ఏర్పాటులో జాప్యం జరగకుండా విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కాలనీల్లో నీటి వసతి కోసం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు బోర్లు వేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేలా అధికారులు ఎప్పటికప్పుడు డేటాను అప్‌డేట్ చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ జయ రాం, విద్యుత్ శాఖ డీఈఈ శ్రీనివాస్, విద్యుత్, గృ హ నిర్మాణ, ఆర్‌డబ్ల్యూఎస్, పలు శాఖల అధికా రులు పాల్గొన్నారు.

6,208 ఎకరాల్లో రీ సర్వే



కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశాల మేరకు మండలంలోని పరిటాల గ్రామంలో జగ నన్న శాశ్వత భూ హక్కు – భూ రక్ష పథకంలో భాగంగా 6,208 ఎకరాలను రీ సర్వే చేసి, రైతులకు పట్టాలు పంపిణీ చేశామని తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. ప్రభుత్వం అందజేసిన సరిహద్దు రాళ్లను మంగళవారం పాతారు. అనం తరం తహసీల్దార్ మాట్లాడుతూ.. రైతులు పొలా నికి సంబంధించిన భూ హక్కు పత్రంతో హాజరుకా వాలని కోరారు. మార్చి 15వ తేదీలోగా సరిహద్దు రాళ్లను పాతేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు సహకరించాలని కోరారు. డెప్యూటీ తహసీ ల్దార్ ఆఫ్ సర్వేయర్ నంద్రు అనూష్‌కుమార్, డీటీ నాగుల్‌మీరా, ఆర్ఐ శిరీష, వీఆర్వోలు వేముల ప్రద క్షిణరావు, శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



పరిటాలలో ప్రభుత్వ పథకాల లబ్ధిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కంచికచర్ల: అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని పరిటాల గ్రామ సచివాలయం –1 పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం మంగళ వారం సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి, ప్రజలను ఆప్యాయంగా పలుకరించం తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు, లబ్ధిదారులకు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులోని సమ స్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకా లను రాజకీయాలకతీతంగా అమలు చేస్తూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చుతున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. అన్ని వర్గాల సంతోషం, సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తెల్లవారకముందే గడప గడపకు వలంటీర్లు వెళ్లి పింఛన్ నగదు ఇస్తున్నారని, లబ్ధిదారులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యద్దనపూడి ఆనందజ్యో త్స్న, గ్రామ సచివాలయ గ్రామ సారథుల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, నాయకులు కర్ల రామకృష్ణ, మార్త శ్రీనివాసరావు, యద్దనపూడి విజయారావు, జాన్‌బాబు, ఏసుబాబు, జి.నరసిం హారావు, శ్రీనివాసరెడ్డి, మండల సమాఖ్య అధ్యకు ్షరాలు కంచర్ల పద్మావతి, వీఆర్వో శ్రీలక్ష్మి, పం చాయతీ కార్యదర్శి మీర్జావలి గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి



డీఈఈ దంపతులను సత్కరిస్తున్న అధికారులు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో ఉన్న సమయం లో మంచి అధికారిగా ప్రజల మన్న నలు పొందాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ శ్రీదేవి పేర్కొ న్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ డీఈఈగా పని చేస్తున్న కాకరపర్తి వెంకట రాం ప్రసాద్ ఉద్యోగ విరమణ సందర్భం గా వీడ్కోలు సభను మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పద న్నారు. ఉద్యోగ విరమణ చేసినప్ప టికీ వారి అనుభవాలను తోటి ఉద్యో గులకు వివరించాలని సూచించారు. అనంతరం దంపతులను సత్కరిం చారు. కార్యక్రమంలో తిరువూరు, విజయవాడ డివిజన్ ఈఈలు మల్లే శ్వరరావు, రవికాంత్, ఎంపీడీఓ జయచంద్ర, తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ శివకోటేశ్వర రావు, హౌసింగ్ ఏఈలు ప్రకాశ రావు, సుబ్బారావు, సాయిబాబా, చిదంబరేశ్వరరావు, వెంకటేశ్వర రావు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విజేతలకు అభినందన



కంచికచర్ల: మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో నాణ్య మైన ఇంజినీరింగ్ విద్యతో పాటు పలు క్రీడా విభా గంలో విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమ తులు సాధించడంతో మంగళవారం అభినందించా మన్నారు. పీడీ నిమ్మగడ్డ శౌరయ్య మాట్లాడుతూ.. ఫిబ్రవరి 24, 25 తేదీల్లో ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన మహిళల విభాగంలో టెన్నీ కాయిడ్, త్రోబాల్ పోటీల్లో పాల్గొని విన్నర్స్‌గా నిల చారన్నారు. అదేవిధంగా పురుషుల విభాగంలో వాలీబాల్ పోటీలో పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారని చెప్పారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాలలో అభినందించారు. కార్యక్ర మంలో కళాశాల సీఈఓ డి.పాండురంగారావు, అక డమిక్ డైరెక్టర్ డాక్టర్ వంశీకిరణ్, అదనపు పీడీలు వెంకటరమణ, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నందిగామలో మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం

నందిగామ: విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్ట ణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో మంగ ళవారం సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబి షన్‌ను న్యాయమూర్తి ప్రారంభించారు. సి.వి. రామన్ విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని ప్రపం చానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ గుత్తా ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని రామిరెడ్డిపల్లి, పల్లగిరి ఎంపీయూపీ పాఠశాలల్లో, మాగల్లు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చందర్లపాడు మండలంలో..

చందర్లపాడు మండలంలోని పలు పాఠశా లల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సర్ రామన్ గొప్పదనాన్ని, విజ్ఞాన శాస్త్రంలో అయన సాధించిన పట్టును పలువురు ఉపా ధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

కంచికచర్లలో..

కంచికచర్ల: భారత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ సీవీ రామన్ జయం తి వేడుకల సందర్భంగా మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం మండ లంలోని పలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశా లల్లో ఉపాధ్యాయులు జరుపుకున్నారు. విద్యార్థులు పాఠశాలల్లో సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. వక్తృత్వం, వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమ తులు అందజేశారు. స్థానిక చైతన్య స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించామని హెచ్ఎం సుధాకర్ తెలిపారు. పలు ప్రదర్శ నలు చేశారు. హెచ్ఎంలు ఎస్ఎస్ ప్రసాద్, రామకృష్ణ, ఏఎస్ఐ మంగ్యానాయక్ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలతో అభివృద్ధి సాధ్యం..

పెనుగంచిప్రోలు: నూతన సైన్స్ ఆవిష్కరణల వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని హెచ్ఎం కె.జలజ అన్నారు. స్థానిక కేవీఆర్ జెడ్పీ హైస్కూల్‌లో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈసందర్భం గా విద్యార్థులు తయారు చేసిన పలు కృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. పేరెం ట్స్ కమిటీ చైర్మన్ బత్తుల వెంకటనర్సు, సైన్స్ ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, పాడుగు శ్రీనివాసరావు, జివి రామకృష్ణ, రాఘ వాచారి పాల్గొన్నారు.



విద్యార్థుల సైన్స్ నమూనాలను పరిశీలిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు



కంచికచర్లలో జెడ్పీ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్..

ముక్త్యాల(జగ్గయ్యపేట): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులు వారిలోని సృజనా త్మకతను వెలికి తీసేలా పలు నమూనాలను తయారు చేసి ఆకట్టుకున్నారు. ఉపా ధ్యాయులు బాలకృష్ణ, నరసింహారావు, తదిత రులు పాల్గొన్నారు. ధర్మవరప్పాడుతండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో..



విజ్ఞాన్ హైస్కూల్‌లో..

జగ్గయ్యపేటఅర్బన్: జాతీయ సైన్స్ దినోత్స వాన్ని పట్టణంలోని పలు విద్యా సంస్థలలో ఘనంగా జరుపుకున్నారు. చేగు విద్యాలయం, శ్రీచైతన్య, విజ్ఞాన్ తదితర పాఠశాలల్లో సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిష న్‌లో విద్యార్థులు 150 రకాల పరికరాలను ప్రదర్శించారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధా రాణి మాట్లాడుతూ వారం రోజులుగా తమ పాఠశాలలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నామ న్నారు. సైన్స్ విభాగం ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఎన్ఎస్ సుధీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికవరి ఆఫీసర్ వారి కార్యాలయం-II

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం,

31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

ఫోన్ నెం.0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

PROCLAMATION OF SALE-CUM-E-AUCTION SALE NOTICE

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

ఆర్.పి. నెం. 723/2017లో ఒ.ఎ.నెం. 686/2015

1. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రాబ్యాంక్), లబ్బీపేట బ్రాంచ్, విజయవాడ వెర్సస్ మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ & ఇతరులు మరియు మధ్యనున్న ఒ.ఎ.నెం. 686/2015 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు బుణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సబ్ సెక్షన్ (22), సెక్షన్ 19 పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరి ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరి సర్టిఫికెట్ తేది. 04-12-2017న జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకం దారునికి పంపటమైనది.

2. ఆర్.పి.నెం. 723/2017 నందు సూచించిన ప్రొసీడింగ్స్ ప్రకారం ఈ దిగువ పేర్కొన్న సర్టిఫికెట్ రుణగ్రహీతల నుండి రూ॥ 117,49,02,297.33 పై॥ (Rs. 6,05,85,877.33 పైలు సంవత్సరానికి @15.75% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపుతో, రూ॥ 11,17,63,270/- సంవత్సరానికి @15.25% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపులో, రూ॥ 76, 93,84,644/- సంవత్సరానికి @15.50% వడ్డీతోపాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారీ ముగింపుతో, రూ॥ 23,31,68,506/- సంవత్సరానికి @14.75% వడ్డీతోపాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారీ ముగింపుతో) 21-09-2015 నుండి నెలవారీ వడ్డీతో రికవరి సర్టిఫికెట్ మరియు వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులు, మొదలైనవి ఈ దిగువ బుణగ్రహీతలనుండి తిరిగి వసూలు చేయబడును.

(CD 1) మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ : డోర్ నెం. 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010. మేనేజింగ్ డైరెక్టర్.

(CD 2) శ్రీ వెంకట రామారావు అవ్వ, చైర్మన్ / డైరెక్టర్, మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డోర్ నెం. 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

(CD 3) శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు, మేనేజింగ్ డైరెక్టర్ - హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-40, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.

(CD 4) శ్రీ ఎ.సీతారామారావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 6-3-680/ఎ/బి, ఠాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్ట, హైదరాబాద్-500082.

(CD 5) శ్రీ ఎవిఎస్ఎన్ రావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-39, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.

(CD 6) శ్రీఏవి శివరాం డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 6-3-680/ఎ/బి, ఠాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్ట, హైదరాబాద్-500082.

(CD 7) శ్రీ వెంకట ప్రగడ సత్య వెంకట కనక దుర్గా ప్రసాద్, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 20-6-152, చల్లా కాంతారావు వీధి, రామలింగేశ్వరరావుపేట, మూడవ లేన్, విజయవాడ-520003.

(CD 8) మెసర్స్ రిత్విక్ ఎనర్జీ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

(CD 9) మెసర్స్ ఖ్లారియన్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

(CD 10) మెసర్స్ అగ్రిగోల్డ్ ఎక్జిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఏ.వి.ఎన్. శర్మ (కార్పొరేట్ గ్యారంటార్), 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

(CD 11) మెసర్స్ డ్రీమ్‌ల్యాండ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఏ.వి. రామారావు (కార్పొరేట్ గ్యారంటార్), ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

(CD 12) మెసర్స్ అగ్రిగోల్డ్ ఫామ్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఏ.వి.ఎస్.ఎన్. రావు (కార్పొరేట్ గ్యారంటార్), అగ్రిగోల్డ్ టవర్స్, 6-3-680/ఎ/బి, ఠాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, హైదరాబాద్-500082.

(CD 13) మెసర్స్ సాయి రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

3. రూ॥ 177,49,02,297.33 పైసలు (తేది. 20-09-2015 వరకు లెక్కించబడిన వడ్డీ మరియు ఖర్చులు) తేది.20-09-2015 నాటికి రికవరీ ప్రొసిడింగ్స్‌లో భవిష్య వడ్డీ, ఖర్చులు మొదలైనవి.

4. సర్టిఫికెట్ డెటార్స్‌కు చెందిన షెడ్యూలు అస్తులు, క్రింది తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయింపుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, బిడ్‌ఫామ్ దాఖలు చేయు ఆఖరితేది, రిజర్వుధర, బయానా, బిడ్ పెంపు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది. 12-04-2023, సా॥ 4.00 గం॥ల వరకు, వేలం తేది. 14-04-2023

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర (రూ॥లలో)	ధరావత్తు (రూ॥లలో)	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం*
షెడ్యూలు - సి యొక్క ఐటమ్ నెం.22	1391.95 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన కమర్షియల్ భవనం	15,50,00,000/-	1,55,00,000/-	5,00,000/-	ఉ॥11.00 నుండి మ॥12.00 గం॥ల వరకు
షెడ్యూలు - సి యొక్క ఐటమ్ నెం.23	1483 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన కమర్షియల్ భవనం	13,00,00,000/-	1,30,00,000/-	5,00,000/-	మ॥12.00 గం॥ల నుండి మ॥01.00 గం॥ వరకు

* ఇ-వేలం సమయం : ప్రతిసారి 5 నిముషాలు ఆటో ఎక్స్‌టెన్షన్ విధానంలో పొడిగించబడుతుంది. అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినట్లయితే, వేలం సమయం 5 నిముషాలు పొడిగించబడుతుంది.

5. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు : మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణీకృష్ణ, సంప్రదించవలసిన నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com

6. ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

7. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు బయాన మొత్తమును RTGS/NEFT/Funds బదిలీ విధానం ద్వారా అకౌంట్ నెం. 060811100004173, అకౌంట్ పేరు : అధీకృత అధికారి, బ్యాంక్ & బ్రాంచ్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, IFSC కోడ్ UBIN080081 అకౌంట్‌నకు జమ అగునట్లు చెల్లించి, మరియు పైన పట్టికలో తెలిపిన ఆఖరు తేదీ లేదా అలోగా అవసరమైన వివరాలతో అనగా బయాన డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, చిరునామా & ఐడి రుజువులను బిడ్ ఫారంలతో దాఖలు చేయాలి మరియు భర్తీ చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని పై డాక్యుమెంట్ల స్వయం ధృవీకృత కాపీలను జతపరచి క్రింది సంతకం దారునికి 13-04-2023 సా॥ 04.00 లకు లేదా అలోగా చేరునట్లు రిజిష్టర్డు పోస్టు / స్పీడు పోస్టు/ కొరియర్ ద్వారా పంపవలెను. పోస్టల్ జాప్యములు పరిశీలించబడవు.

8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు ఏదేని విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్స్ మరియు నాన్ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్ కాపీలను పరిశీలించటం వేలం వివరాలు తెలుసుకొనుటకు శ్రీ కె.సైదారావు, ఏజియమ్ (మొబైల్ నెం.8074858053, ల్యాండ్ లైన్స్ 0891-2537792) ఇ-మెయిల్ ఐడి : ubin0817295@unionbankofindia.bank వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ / అధీకృత అధికారి ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను విజయవంతమైన బిడ్డరుకు అందజేస్తారు.

ఆస్తి వివరములు : షెడ్యూలు-సి : ఐటమ్ నెం.22 : విజయవాడ, బీసెంట్ రోడ్, గాంధీనగర్, మల్లికార్జునరావు వీధి, అసెస్‌మెంట్ నెం.107776,107777, 107778, 107779, 107780, డోర్ నెం. 14-20-27 కలిగిన మొత్తం 1421.59 చ॥గ॥ల ఆస్తి CD-12 కు చెందినది. రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 6434/2010, తేది. 22-12-2010 డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, విజయవాడ, కృష్ణా జిల్లా. ఈ క్రింది రెండు భాగాలుగా కలిగి ఉన్నది. పార్టు-1 : విజయవాడ, గాంధీనగర్, ఎన్.టి.ఎస్ నెం.941/1 (పార్టు), రెవెన్యూ వార్డు నెం. 8, మున్సిపల్ వార్డు నెం. 17, బ్లాక్ నెం.31 కలిగిన 1283.21 చ॥గ॥ల విస్తీర్ణంలో కమర్షియల్ భవనం ఆస్తి. హద్దులు : తూర్పు : పార్టు-2 ఇక్కడ ఆస్తి & పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి, దక్షిణం : శ్రీ ఎన్.రవిప్రసాద్ శ్రీపాద హోటల్ ఆస్తి, పడమర : డా॥ మల్లికార్జున వీధి, ఉత్తరం : బీసెంట్ రోడ్. పార్టు-2 : విజయవాడ, గాంధీనగర్, ఎన్.టి.ఎస్ నెం.941/1 (పార్టు), రెవెన్యూ వార్డు నెం. 8, మున్సిపల్ వార్డు నెం. 17, బ్లాక్ నెం.31 కలిగిన 138.38 చ॥గ॥ల విస్తీర్ణంలో కమర్షియల్ భవనం ఆస్తి. హద్దులు : తూర్పు : పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి 52', దక్షిణం : శ్రీ ఎన్.రవిప్రసాద్ శ్రీపాద హోటల్ ఆస్తి 23'6", పడమర :పార్టు-1 ఇక్కడ ఆస్తి54', ఉత్తరం : పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి, 23'6"

అందుబాటులో ఉన్న అసలు విస్తీర్ణం 1391.95 చ॥గ॥లు

ఐటమ్ నెం.23 : విజయవాడ, గాంధీనగర్, ఆంధ్రరత్నరోడ్, ఎన్‌టిఎస్ నెం. 771, మున్సిపల్ వార్డు నెం. 10, రెవెన్యూ వార్డు నెం. 8, బ్లాక్ నెం.28, కొత్త అసెస్‌మెంట్ నెం.111169, డోర్ నెం. 26-2-28ఎ, కలిగిన సెల్లార్, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుతో కూడిన 1483 చ॥గ॥ల కమర్షియల్ భవనం కాంప్లెక్స్ CD-11 కు చెందినది. రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 6431/2007, తేది. 16-07-2007 డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, విజయవాడ, కృష్ణా జిల్లా. హద్దులు : ఉత్తరం : ఆంధ్ర రత్న రోడ్, దక్షిణం : సాంబమూర్తి రోడ్, తూర్పు : టి.రాఘవయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర: రామ్ అవ్యాస్ రీసార్ట్స్ & హోటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తి.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 20 ఫిబ్రవరి, 2023న జారీచేయడమైనది.)

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరి ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం